# 11

# నీవు చేయు ప్రతిదీ శక్తివంచన లేకుండ చేయి

## (ప్రసంగి 9; 10)

ప్రసంగి గ్రంథమంతటిలో, ఒక మనుష్యుడు జీవించవలసిన శ్రేష్ఠమైన విధానమే మంటే - దేవుడు దాన్ని ప్రసాదించు రీతిలో జీవితాన్ని నిత్యం అనుభవించడానికి ఉపయోగించు. కేవలం జీవితము (ప్రాణము) మాత్రమే కాదు - దేవుడు సమస్తమును మనకు దయచేస్తున్నాడని సొలొమోను నొక్కి చెప్తుతున్నాడు. - అంటే అనుదినము ఉపయోగించుకొనవలసిన తలాంతులనేమి పరికరాలను కూడా మనకు ప్రసాదిస్తున్నాడు. మన జీవితంలో కలిసివచ్చేవి ఏవైనా - వాటితో సంతుష్టి కలిగియుండాలని ఆయన కోరాడు. అదృష్టం కలిసివచ్చినప్పుడు ఆనందించు దుర్దశ (కష్టకాలం)లోనుండి జీవితపు అనుభవాలు నేర్చుకొనడానికి ప్రయత్నించు. మత్తులేకుండ గంభీరంగా ఆలోచించడానికి దుర్దశ సహాయపడి, సరియైన దిశగా మన జీవితాలు గురి చూచేలా నిలుపుతుంది.

దేవుడు సమస్తము మనకు దయచేస్తున్నందున, అనుదినము ఆయన మనకు ఏమి దయచేస్తాడో దానిని ఆయన మహిమ కొరకు మనం ఉపయోగించాలి. జీవితాన్ని ప్రసాదించే ఆయనను ఘనపరచకుండ ఎవడును తన జీవితాన్ని సంపూర్ణంగా జీవించలేదు. దేవుడు లేని నరునికి భవిష్యత్తు లేదు. కొన్నిసార్లు సొలొమోను మాటలు నిరాశ జనికములుగా కన్పిస్తాయి, కాని పాజిటీవ్‌గా ఆలోచించడానికి, పనిచేయడానికి అవి పని చేస్తాయి. వ్యతిరేకతా భావన తన గత జీవితపు పొరపాట్లను గుర్తుచేసికొన్నందువలన కలిగిన ఫలితమైయుండవచ్చు. తన తప్పులలోనుండి పాఠాలు బాగుగా నేర్చుకున్నవాడై, ఆలాటి గోతులలో యితరులు పడిపోకుండునట్లు తగినట్టుగా అతడు జనులను హెచ్చరించాడు. తన తప్పుల వర్ణన సొలొమోను ఉపదేశంలోని (నెగెటివ్ సైడ్) ఆక్షేపించు భాగమైయుంది. ఆ మోసపు గోతులలో పడిపోకుండ చూచుకోమనే అతని సలహా (పాజిటివ్ సైడ్) నిశ్చయమైన భాగమైయుంది.

9, 10 అధ్యాయాలలో సొలొమోను తన రచనలోని గంభీరమైన తీర్మానాలు రూపొందించనారంభించాడు. మరణం నిశ్చయం గనుక, జీవితములోని ప్రతి దినము శ్రేష్ఠతరమైన స్థితికి ఉపయోగించుకోవాలి. ఇలా చేయాలంటే జ్ఞానం కావాలి (9 అధ్యా.), ఆ జ్ఞానము యొక్క ఫలితాలను పాడుచేయడానికి కొంచెం బుద్ధిహీనతయైనా చాలు (అధ్యాయం 10).

## మరణం నిశ్చయం (9:1-12)

భూసంబంధమైన జీవితపు మేలులను ప్రసాదించుటలో దేవుడు పక్షపాతి కాడు. 9:2లో మనం యిలా చదువుతాం, "సంభవించునవన్నియు అందరికిని ఏకరీతిగానే సంభవించును; నీతిమంతులకును దుష్టులకును, మంచివారికిని పవిత్రులకును అపవిత్రులకును బలులు అర్పించువారికిని, బలులు అర్పింపనివారికిని గతియొక్కటే; మంచివారికేలాగుననో పాపాత్ములకును ఆలాగుననే తటస్థించును; ఒట్టుపెట్టుకొను వారికేలాగుననో ఒట్టుకు భయపడువారికిని ఆలాగుననే జరుగును." దేవుడు నీతిమంతుల మీదను అనీతిమంతులమీదను తన వర్షము కురిపించుచున్నాడు (మత్తయి 5:45). మానవ భూసంబంధమైన స్థితినిబట్టి దేవుడు అతని ఎలా చూస్తున్నాడో మనం చెప్పలేం. ఒకడు ఐశ్వర్యవంతుడైనంత మాత్రాన దేవుడు అతని జీవితాన్ని అంగీకరించాడని అర్థం కాదు. ఒక మనిషికి ఆపద కలిగినంత మాత్రాన దేవుడు వానియందు అసహ్యపడుతున్నా డనియూ అర్థం కాదు. భూసంబంధమైన పరిస్థితులు మంచివారికిని చెడ్డవారికిని, దేవుని ఘనపరచువారికిని ఆయనను ఘనపరచనివారికిని కలుగుతాయి. అయితే ఒకే ఒక వ్యత్యాసాన్ని గమనించాలి: జ్ఞానియైన మంచివాని కార్యాలు దేవుని హస్తపు నడిపింపు క్రింద ఉంటాయి. ఈ కార్యము ఆయనచే గుర్తింపబడకుండా పోదు. లోకం వారిని ఎలా ట్రీట్ చేసినా లేక భావించినా, ఆ వ్యక్తులు వాటిలోని వ్యత్యాసాన్ని చూడలేక పోయినా దేవుని కనుదృష్టి వ్యత్యాసాన్ని తేటగా చూస్తుంది.

మరణమనేది అందరికి సంభవించే సంఘటన (9:3-6). భక్తిహీనునికి కలిగినట్టే భక్తునికి కలగడం అన్యాయంగా ఉన్నట్టు తోచవచ్చు. దేవుని సేవించేవారికి కలిగే నిత్యత్వపు మేలులను మనం ఆలోచింపక పోయినట్టయితే, దైవభక్తి కలిగియుండడానికి ఎక్కువ ప్రేరేపణను మనం చూడలేం. దైవభక్తికలిగి యుండడంలోని ప్రయోజనాన్ని చూడలేని కొందరు, దుష్టత్వాన్నీ వెర్రితనాన్నీ కోరుకుంటారు.

సొలొమోను యిలా అన్నాడు: "బ్రదికియుండువారితో కలిసిమెలసి యున్నవారికి ఆశ కలదు; చచ్చిన సింహముకంటె బ్రదికియున్న కుక్క మేలుగదా" (9:4). ప్రాచీన ప్రపంచంలో, కుక్క బహు హీనమైన జంతువుగా భావింపబడేది. అప్పటిలో కుక్కలు నేటివలె ముద్దుగా పెంచబడే జంతువు కాదు, సింహమైతే మృగరాజు. అది దాని ధైర్యానికి, వేగానికి గౌరవించబడేది. జీవిస్తూ ఏమి లేనిదిగా ఉండేదానికంటెను, ఏదో ఒకటి కలిగియు మృతినొందితే ప్రయోజనం లేదు అని సొలొమోను అంటాడు. భూమిమీద జీవించిన వారే ఏదైనా తెలిసికోవాలన్నా సాధించాలన్నా చేయగలవారై యుంటారు. "బ్రదికినవారు తాము చత్తురని ఎరుగుదురు; అయితే చచ్చినవారు ఏమియు ఎరుగరు ..." సూర్యుని క్రింద జరుగువాటిలో దేనియందును వారికిక ఎన్నటికి భాగంలేదు. భూసంబంధమైన సమస్త కార్యాలు చనిపోయినవారికి అంతమయ్యాయి (9:6).

జీవితానుభవంలో అధైర్యపడినందున సొలొమోను యిలా మాట్లాడుతున్నాడా లేక దేవుడు లేనివారి దృష్టిలో ఈ సంగతులు తెలుపుతున్నాడా చెప్పడం కష్టం. నేడు కొందరు మాట్లాడే తీరు తెలివిని గాని లేక నిత్యత్వపు గ్రహింపునుగాని లేనివారైనట్టు తలంచుతారు. దేవుడు నిత్య దేవుడు – కేవలం భూమిమీద నివసించేవారికి మాత్రమే ఆయన దేవుడు

కాదు. మండుచున్న పొదలో దేవుడు మోషేకు దర్శనమిచ్చినప్పుడు (నిర్గమ. 3:6), "- నేను నీ తండ్రి దేవుడను, అబ్రాహాము దేవుడను, ఇస్సాకు దేవుడను, యాకోబు దేవుడను అని చెప్పాడు." అప్పటికి శతాబ్దాలకు ముందే ఆ పితరులు మృతిచెందినప్పటికిని, దేవుడు వారి దేవుడైయుండెను కదు, ఉన్నాడు.

మనం జీవితాన్ని పరిపూర్ణంగా జీవించాలి (9:7-12) అని సొలొమోను అభిప్రాయ పడ్డాడు. దేవుడు అనుగ్రహించినవాటితో ఆనందిస్తూ, మన చేతుల కష్టార్జితాన్ని మనం అనుభవించాలి. మనం జీవిస్తుండగా, మనకు అనుగ్రహింపబడిన దీవెనలు దేవుని ఘనపరచడానికి వినియోగించాలని అతడు అంటాడు, ఎందుకంటే మనం చేయాలని దేవుడు కోరుకునేది అదే.

9:9లో భార్యలను గూర్చి అతడు హితవు పలికిన విధంగా సొలొమోను అనుసరించలేదు. అతనికి ఏడువందలమంది రాజు కుమార్తెలైన భార్యలున్నారు. వివాహ విషయములో దేవుని ఏర్పాటే అతి శ్రేష్ఠమైనదని సొలొమోను అనుభవపూర్వకంగా ఎరిగియుండాలి. ఆదిలో దేవుడు ఒక్క స్త్రీనే ఒక పురుషునికొరకు చేశాడు. క్రీస్తు ప్రభువు అవతరించడానికి ముందు బహు భార్యత్వాన్ని, పరిత్యాగము మరల పెండ్లాడమనే వాటిని ఆయన పట్టించుకున్నట్టు లేదు (మత్తయి 19:3-9), కాని ఆయన అట్టి క్రియలతో ఎన్నడూ ఆనందించలేదు. దేవుని గ్రంథంలో యింతకు మించిన వైవాహిక సంబంధమైన సలహాను మనము ఎక్కడను కనుగొనలేము: "దేవుడు నీకు దయచేసిన వ్యర్థమైన నీ ఆయుష్కాలమంతయు నీవు ప్రేమించు నీ భార్యతో సుఖించుము." సామెతలు 5:18, 19లో కూడా సొలొమోను ఆలాటి హితవునే పలికాడు. "నీ యౌవనకాలపు భార్యయందు సంతోషింపుము."

"చేయుటకు నీ చేతికి వచ్చిన యే పనియైనను నీ శక్తి లోపము లేకుండ చేయు"మని సొలొమోను హితోపదేశం చేశాడు (9:10). చేయదగిన ఏ పనియైనా శక్తివంచన లేకుండా చేయదగిందే. చేసేది ఏదైనా ఈ జీవితకాలంలో చేయవలసిందే ననేది చేయడానికి బుద్ధిని పుట్టించే శకియై ఉంటుంది. 10వ వచనం యిలా కొనసాగుతుంది, "నీవు పోవు పాతాళమందు పనియైనను, ఉపాయమైనను, తెలివియైనను, జ్ఞానమైనను లేదు."

మన జీవితాల్లో ఏమి జరుగనైయున్నదో సరిగ్గా మనం ఎరిగే మార్గమే లేదు. సొలొమోను యిలా అంటున్నాడు,

> మరియు నేను ఆలోచింపగా సూర్యుని క్రింద జరుగుచున్నది నాకు తెలియబడెను. వడిగలవారు పరుగులో గెలువరు; బలముగలవారు యుద్ధమునందు విజయ మొందరు; జ్ఞానముగలవారికి అన్నము దొరుకదు; బుద్ధిమంతులగుటవలన ఐశ్వర్యము కలుగదు; తెలివిగలవారికి అనుగ్రహము దొరుకదు; ఇవియన్నియు అదృష్ట వశము చేతనే కాలవశము చేతనే అందరికి కలుగుచున్నవి (9:11).

వేగముగా పరుగెత్తువాడే లేక బలిష్ఠుడైన సైనికుడే ఎల్లవేళలా విజయ మొందుతాడని కాదు జ్ఞానంగలవానికే అన్నం దొరుకుతుందని కాదు. బుద్ధిమంతుడే ఐశ్వర్యవంతుడౌతాడని కాదు. అనుకూలంకాని పరిస్థితులు ఎవనిమీదికైనా రావచ్చు. జీవితంలో అనేక పతనపు గోతులుంటాయి, మనం ఎప్పుడు పడిపోయే అవకాశముందో కూడ తెలియదు. అది చేప

వలలో పడినట్టును, పక్షి ఉచ్చులో చిక్కుకొన్నట్టును యిది జరుగుతుందని సొలొమోను తలంచుతాడు (9:12). కొన్నిసార్లు అంతము ఎదురు చూడకుండగనే వస్తుంది. గనుక, మనకు కలిగియున్నప్పుడే, జీవితంలోని ప్రతి దినాన్ని సద్వినియోగం చేసికోవాలి.

## జ్ఞానము యొక్క అవసరత (9:13-18)

జ్ఞానము ఎల్లవేళలా అభినందింపబడకపోయినా, అది ఎల్లప్పుడు అతి శ్రేష్ఠమైనదే. 19:14-16లో, గొప్ప రాజు ముట్టడి వేసిన చిన్న పట్టణాన్ని గూర్చిన కథను చెప్పాడు. రాజు తన గొప్ప సైన్యంతో ఆ పట్టణాన్ని ముట్టడివేశాడు. ఆ పరిస్థితినుండి తప్పించగల జ్ఞానవంతుడైన పేదవాడున్నాడు. ఆ పట్టణం రక్షింపబడిన పిమ్మట, దాన్ని రక్షించిన పేదవాడు మరువబడ్డాడు. అట్టి మనిషియొక్క జ్ఞానయుక్తమైన పనులను కృతజ్ఞతలేని జనులు మాత్రమే మరచిపోతారు. కృతజ్ఞతలేమి ఒక దేశాన్ని తీవ్రంగా పాడుచేయ వచ్చు. గతంలో శ్రమించినవారి పనికి ఏ విధమైన అభినందన చూపకపోయినందున, అనేక గంభీరమైన ప్రణాళికలు పనికిరాకుండ పోయాయి. జనులు యితరుల జ్ఞానాన్ని సునాయాసంగా ఆలోచిస్తారు. ఇది నిజమే అయ్యున్నప్పటికి, జ్ఞానమనేది బలముకంటె శ్రేష్ఠమైనది.

బుద్ధిహీనులలో ఏలువాని కేకలకంటె మెల్లగా వినబడిన జ్ఞానుల మాటలు శ్రేష్ఠములు (9:17) యుద్ధాయుధములకంటెను జ్ఞానము, వివేచన అనేవి ఎక్కువ శక్తివంతమైనవి. అయినను ఒక అయోగ్యుడు లేక దుష్టుడు అనేకమైన మంచి పనులను చెరుపును (9:18).

## బుద్ధిహీనత యొక్క నాశనకరమైన ఫలితాలు (10:1-20)

బుద్ధిహీనత కొంచెమైనా విస్తారమైన జ్ఞానపు గొప్పతనాన్ని తేలగొట్టును (10:1). బుక్కావాని తైలములో చచ్చిన యీగలు పడుటచేత అది చెడువాసన కొట్టును అనేదానితో దీన్ని ఉదహరించాడు. చిన్నపొరపాటు జ్ఞానిగా ఎంచబడిన ఒకని గౌరవాన్ని పాడు చేస్తుంది. జ్ఞానముగలవాని హృదయము అతని సరియైన దిశగా నడిపించును; బుద్ధిహీనుని హృదయము తప్పుత్రోవకు అతని చేర్చును (10:2). ఒకని బుద్ధిహీనత అతని మాటలలోను కార్యములలోను బయటపడును (10:3).

అధికారములో ఉన్నవారికి జ్ఞానము కొదువైనప్పుడు (10:4-7) ప్రత్యేకించి అది కీడగును. ఏలువాడు కోపపడితే, ఉద్యోగాన్ని వదులుకోకూడదు. "ఓర్పు గొప్ప ద్రోహకార్యములు జరుగకుండ చేయును" (10:4).

అధికారులు తరచుగా చేసే నాశనకరమగు కార్యాల్లో ఒకటి - బుద్ధిహీనులను గొప్ప పదవులలో ఉంచడం, ఘనులను తక్కువ స్థాయిలో నిలపడం. సేవకులుగా ఉండవలసిన వారు గుర్రాల మీద కూర్చుండడం, అధిపతులు సేవకులవలె నేలను నడవడం సొలొమోనుకు కనబడిందట.

బుద్ధిహీనత పతనానికి నడిపిస్తుంది. ప్రతిదానిలో ఆపదలు ఉన్నందున (10:8-

11), అజాగ్రత్తవలన బుద్ధిహీనులు తమ్మును తాము నాశనం చేసికోవచ్చు. గుంట త్రవ్వేవాడు దానిలో పడే అవకాశముందని సొలొమోను అంటాడు. కంచె కట్టేవాడికి పాము వచ్చి ఎప్పుడైనా కరవవచ్చుననే ప్రమాదం ఉంది. రాళ్లు దొర్లించేవాడు, చెట్లు నరుకువాడు తన పనిలో అపాయాన్ని ఎదుర్కొనే అవకాశముంది. ఇనుప ఆయుధము మొద్దుగా ఉంటే దానితో ఎక్కువ బలాన్ని ఉపయోగించాలి. అయితే కార్యసిద్ధికి జ్ఞానమే ప్రధానము. గనుక కొద్దిగానే బలము ఉపయోగించునట్లు బుద్ధిగలవాడు దానికి సానపెట్టును. ప్రతి దానిలో జ్ఞానమును, వివేచనయు ఉపయోగించాలి.

జ్ఞాని యొక్కయు, బుద్ధిహీనుని యొక్కయు మాటలకు చేష్టలకుగల తారతమ్యాన్ని గమనించు:

> జ్ఞానుని నోటి మాటలు ఇంపుగా ఉన్నవి, అయితే బుద్ధిహీనుని నోరు వానినే మ్రింగివేయును. వాని నోటి మాటల ప్రారంభము బుద్ధిహీనత, వాని పలుకులు ముగింపు వెఱ్ఱితనము. కలుగబోవునది ఏదో మనుష్యులు ఎరుగక యుండినను బుద్ధిహీనులు విస్తారముగా మాటలాడుదురు; నరుడు చనిపోయిన తరువాత ఏమి జరుగునో యెవరు తెలియజేతురు (10:12-14).

జ్ఞాని మాటలు కృపగలవైయున్నాయి. వాటికి అర్థముంటుంది. తాను నోరు తెరచు నప్పుడెల్లను బుద్ధిహీనుడు "తన సొంత పాదమును తన నోటిలో కుక్కుకుంటాడు." బుద్ధిహీనమైన భావనతో అతడు ఆరంభించి, కేవలం మతిహీనతను వెళ్లగక్కడంతో ముగించుతాడు. తనకు అంతా తెలుసునని అనుకుంటాడు. భవిష్యత్తుతో సహా ఎవడును అతనికేమియు బోధింపలేడు, హెచ్చరించను లేడు.

తరువాత, కేవలం తన పనిని గూర్చి ఆలోచించడంతోనే బుద్ధిహీనుడు అలిసి పోయినట్టు సొలొమోను గమనించాడు (10:15). బుద్ధిహీనులకు ఊరికి పోయే త్రోవ తెలియక తమ ప్రయాసము చేత ఆయాసపడుదురు.

ఏలికలకు గాని కూలీలకు గాని జ్ఞానము గొప్ప విలువగలదిగా ఉంటుంది (10:16-20). దేశమా, దాసుడు నీకు రాజైయుండుటయు, ఉదయముననే భోజనమునకు కూర్చుండువారు నీకు అధిపతులై యుండుటయు నీకు అశుభము. దేశమా, నీ రాజు గొప్ప యింటివాడై యుండుటయు నీ అధిపతులు మత్తులగుటకు కాక బలము నొందుటకై అనుకూల సమయమున భోజనమునకు కూర్చుండువారై యుండుటయు నీకు శుభము.

బుద్ధిహీనత అనేక విధాలుగా తమకు చేటు తెస్తుంది. 10:18-20లో బుద్ధిహీనత వల్ల కలిగే స్వయం నష్టానికి సొలొమోను కొన్ని ఉదాహరణలనిచ్చాడు. మొదట, అతడు సోమరితనం గూర్చి మాట్లాడాడు. ప్రజలు సోమరులైనప్పుడు, వారి యిండ్లు వారి చుట్టు కూలిపోతాయి. "సోమరితనముచేత ఇంటికప్పు దిగబడిపోవును, చేతుల బద్ధకముచేత ఇల్లు కురియును" (10:18). తరువాత మూర్ఖులు సరదాగా గడపడానికి విందులు చేస్తారు (10:19). వారు ద్రాక్షారసపానము చేసి లేని సంతోషాన్ని తెచ్చుకుంటారు. డబ్బు ఏదైనా చేయగలదని వారనుకుంటారు. రహస్యముగానైనా అధికారికి వ్యతిరేకంగా మాట్లాడవద్దు - అది నీ పడక గదిలోనైనా సరే, అలాటి సందేశాన్ని ఎవరైనా వారియొద్దకు మోసికొనిపోతారు (10:20).

## ముగింపు

స్వస్థ బుద్ధితో జనులు జ్ఞానయుతంగా ఆలోచించి వారి జీవితాల్లో సంతుష్టులుగా జీవించడానికి గాను సొలొమోను ఈ ఆలోచనలను రాసియుంచాడు. స్వార్థపరమైన గమ్యాలను నిరంతరము వెంటాడేవారు ఎన్నడును నిజంగా సంతోషంగా ఉండలేరు. జీవితమంటే కూడ ఏమో వారెన్నడు గ్రహించలేరు. జీవితాన్ని అనుభవించి అభినందించ డానికి చేతగాక, జీవితపు రాజ బాటలోని గమన వేగాన్ని తగ్గిస్తారు.